కేసులు వద్దు..రాజీయే ముద్దు

- జిల్లా, సెషన్స్ ప్రిన్సిపల్ జడ్జి హేమంత్‌కుమార్
- పెద్దపల్లి జిల్లా కోర్టుతో పాటు పలుచోట్ల జాతీయ లోక్ అదాలత్

రాజీ కుదిర్చి కూతురిని తండ్రికి అప్పగిస్తున్న ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి హేమంత్‌కుమార్

పెద్దపల్లి కమాన్, జూన్ 8 : లీగల్ సర్వీస్ అథారిటీ అందించే ఉచిత న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవాలని, సామాన్యులకు సైతం లీగల్ సర్వీస్ అథారిటీ సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డీ హేమంత్‌కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లిలోని రంగంపల్లి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు హాజరయ్యారు. కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 20,746 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించామని వెల్లడించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి స్వప్నా రాణి, పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తండ్రి చెంతకు కూతురు..

పెద్దపల్లిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో తండ్రి చెంతకు కూతురు చేరిందని జడ్జి హేమంత్‌కుమార్ తెలిపారు. గుండ్లపల్లికి చెందిన గుడ్ల సతీశ్‌కు రాంపల్లికి చెందిన కన్నం రమ్యతో 2016 జనవరిలో వివాహం జరిగింది. వీరికి ఒక పాప నందిని. కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో రమ్య మృతి చెందగా, కుటుంబ కలహాలతో నందిని అమ్మమ్మ వద్దనే ఉంటుంది. ఈ క్రమంలో తన కూతురును అప్పగించాలని సతీశ్ జిల్లా కోర్టులో పిటిషన్ వేశాడు. న్యాయమూర్తి ఇరు కుటుంబాల సభ్యులను పిలిపించి రాజీ కుదిర్చి సతీశ్‌కు బిడ్డను అప్పగించేలా నందిని అమ్మమ్మ, కుటుంబసభ్యులతో అంగీకారం చేయించినట్లు జడ్జి వివరించారు.

రాజీ మార్గమే రాచమార్గం

ధర్మారం,జూన్ 8:కోర్టు కేసుల్లో ఇరువర్గాలు రాజీ పడడమే రాజమార్గం అని నందిమేడారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎన్. సచిన్ వెంకట్‌రెడ్డి కక్షిదారులకు పిలుపునిచ్చారు. శనివారం నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. సివిల్ కోర్టు జడ్జి హాజరై మాట్లాడారు. కేసులతో ఇటు సమయం, అటు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. లోక్‌అదాలత్‌లో 144 కేసుల్లో కక్షిదారులు రాజీపడినట్లు న్యాయవాదులు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నార అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, వైస్ ప్రెసిడెంట్ బొట్ల లక్ష్మీనర్సయ్య, జాయింట్ సెక్రటరీ నూనె సత్యనారాయణ, ట్రెజరర్ ఎంపల్లి ప్రకాష్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ భీమారపు సంపత్ కుమార్, లోక్ అదాలత్ మెంబర్ ఈదుల ప్రదీప్ రెడ్డి, సీనియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి, సరిత, రజిత కోర్టు సూపరిండెంట్ కొమురయ్య పాల్గొన్నారు.

అదాలత్‌లతో సమన్యాయం

సుల్తానాబాద్, జూన్ 8: లోక్ అదాలత్ ఇరువర్గాల కక్షిదారులకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి కే.రాణి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన నేరాలను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసుల్లో అప్పీల్‌కు అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 100 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేశ్, సీఐ సుబ్బా రెడ్డి, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రీధర్, ఓంకార్ యాదవ్, న్యాయవాదులు మాడూరి ఆంజనేయులు, బోయిని భూమయ్య, ఆవుల శివకృష్ణ సామల రాజేంద్రప్రసాద్, రుద్రారపు నరసయ్య, వడ్లకొండ రవి కిరణ్, బొబ్బిలి శ్యాం పాల్గొన్నారు.

సత్వర న్యాయం

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 8: లోక్ అదాలత్‌లతోనే సత్వర న్యాయం సాధ్యమని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల అన్నారు. శనివారం అదనపు జిల్లా న్యాయస్థానం, మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌లో వేర్వేరుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కక్షలు, కేసులతో సాధించేదేమీ లేదన్నారు. సమయం, డబ్బులు వృథా చేసుకోరాదన్నారు. అనంతరం అదనపు జిల్లా స్థానంలో మూడు మున్సిఫ్ కోర్టుల్లో క్రిమినల్, మోటర్ అక్సిడెంట్ బీమా వరకట్న వేధింపులు, సివిల్ కేసుల్లో రాజీ కుదిర్చారు. ఇక్కడ మున్సిఫ్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నంది రవీందర్, నహీద ఫర్హీన్, లోక్ అదాలత్ సభ్యులు ఎన్ కిషన్‌రావు, గుర్రాల రాజేందర్, కొసనూరి సతీశ్, గాదె శ్రీలత పాల్గొన్నారు.

269 కేసుల పరిష్కారం

మంథని, జూన్8: మంథని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ మార్గంలో 269 వివిధ రకాల కేసులు పరిష్కరించి, రూ. 1, 10, 820 జరిమానా విధించినట్లు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దృవ తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే రఘోత్తంరెడ్డి, ఏపీపీ జీ ప్రణయ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ధర్మారం: మాట్లాడుతున్న జడ్జి వెంకట్ సచిన్‌రెడ్డి

సుల్తానాబాద్ : కేసులను పరిష్కరిస్తున్న జడ్జి రాణి

మంథని: మాట్లాడుతున్న సివిల్ జడ్జి వెంకటేశ్ దృవ

ఆర్‌వో ప్లాంట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ బీ రజితా రవీందర్

పంతాలకు ఇది సమయమా?

- ప్రజారోగ్యం పట్టదా?
- అప్పుడు నిర్మించారని.. ఇప్పుడు ప్రారంభించరా?
- ప్రశ్నించిన 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజితా రవీందర్

కోల్‌సిటీ, జూన్ 8: పంతాలు, పట్టింపులకు ఇది సమయమా..? ప్రజల ఆరోగ్యం మీకు పట్టదా..? అప్పుడు నిర్మించారని... ఇప్పుడు ప్రారంభించకుండా అడ్డు పడుతారా? అంటూ రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ అధికారులు, ప్రజాప్రతినిధులపై ఫైర్ అయ్యారు. రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధి ఫైవింక్లయిన్ పార్కు సమీపంలో తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన జలాలు అందించే లక్ష్యంతో పలు చోట్ల ఆర్.ఓ వాటర్ ప్లాంట్లను నిర్మింపజేశారు. దానిలో భాగంగా ఫైవింక్లయిన్ పార్కు వద్ద కూడా దాదాపు రూ.10లక్షలతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించారు. ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ ప్లాంట్‌ను ప్రారంభిస్తే ఆ ఘనత చందర్‌కు దక్కుతుందన్న ఉద్దేశ్యంతో అడ్డు పడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం సా యంత్రం బస్తీ వాసులతో కలిసి వాటర్ ప్లాంట్ వద్ద నిరసన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఈ డివిజన్‌లోని కార్మిక, కార్మికేతర కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం కోసం నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించకుండా ప్రజాధనంను దుర్వినియోగం చేస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే డివిజన్‌లో కలుషిత తాగునీరు సరఫరా మూలంగా అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్రజలను మీ పంతాలకు బలి చేయడం న్యాయమేనా అని సూటిగా నిలదీశారు. ఇప్పటికైనా సింగరేణి జీఎం స్పందించి ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు శుద్ధ జలాలను అందించాలని కోరారు. లేదంటే బస్తీ వాసులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఎల్లమ్మ గుడి మైక్‌సెట్‌కు రూ.10వేలు విరాళం

సంఘం నాయకులకు నగదు అందజేస్తున్న జితేందర్

ధర్మారం,జూన్8: మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం యువ నాయకుడు రేగుల హేమలత-జితేందర్ స్థానిక రేణుక ఎల్లమ్మ గుడిలో మైక్ సెట్ కోసం రూ. 10 వేల విరాళమిచ్చారు. శనివారం నగదును గుడి ఆవరణలో సంఘ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాలకుర్తి రాజేశం గౌడ్, తోడేటి తిరుపతి గౌడ్, బొమ్మగాని తిరుపతి గౌడ్, పాలకుర్తి పెద్ద రాజేశం గౌడ్, బొమ్మగాని సతీశ్‌గౌడ్, నాడెం శ్రీనివాస్ గౌడ్, గాజుల రాజు గౌడ్, పొన్నం స్వామి గౌడ్, నూనె రాజయ్య, మహంకాళి మల్లయ్య, మేడవేని ఓదెలు తదితరులు ఉన్నారు.

ఓసీపీ-5ని సందర్శించిన డైరెక్టర్ శ్రీనివాస్

మ్యాపులను పరిశీలిస్తున్న డైరెక్టర్ శ్రీనివాస్, జీఎం, పీవో

గోదావరిఖని, జూన్ 8: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే ఓసీ-5 గనిని సంస్థ డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వ్యూ పాయింట్ దగ్గర మ్యాప్‌ల ద్వారా క్వారీలోని గ్యాలరీలలో పని స్థలాల్లో జరుగుతున్న పనిని పరిశీలించి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్వారీ పని ప్రదేశాలకు కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానంపై చర్చించారు. గని పరిసర ప్రాంతాల్లో దుమ్ము ధూళి లేకుండా వాటర్ స్ప్రే చేయాలని వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో జీఎం చింతల శ్రీనివాస్, పీవో చంద్రశేఖర్, ఇంజినీర్ ఎన్‌వీ రావు, మేనేజర్ అనిల్ గబాలే, ఎస్‌వో వీరారెడ్డి ఉన్నారు.

బలహీన వర్గాల హక్కుల సాధనకు కృషి

రాజేశం

పెద్దపల్లి టౌన్, జూన్ 8: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా రంగు రాజేశంను నియమించామని సంఘం జిల్లా అధ్యక్షుడు నోముర్రి శ్రీధర్‌రావు తెలిపారు. శనివారం రాజేశం విలేకరులతో మాట్లాడారు. బీసీల హక్కుల కోసం కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన ఆర్. కృష్ణయ్య, శ్రీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు, ఎల్లుండి సర్టిఫికెట్ల పరిశీలన

పెద్దపల్లి కమాన్, జూన్ 8: జిల్లాలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ నెల 9, 10వ తేదీల్లో మండల వనరుల కేంద్రం (పెద్దపల్లి)లో సర్టిఫికెట్లు పరిశీలించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఒరిజినల్ సర్వీస్ బుక్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డు, అపాయింట్‌మెంట్ ఆర్డర్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకుని హాజరు కావాలని డీఈవో మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదుపుతప్పి కారు బోల్తా

ముత్తారం, జూన్ 8: మండలంలోని మైదంబండ శివారులో శనివారం అదుపుతప్పి కారు బోల్తా పడింది. రామగిరి మండలం సెంటనరీ కాలనీ నుంచి జమ్మికుంటకు వెళ్తుండగా మైదంబండ శివారులోని కాలీస్ మాటు వద్ద గొర్లను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడ్డది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. కారు ముందు భాగం పాక్షికంగా దెబ్బతిన్నది.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జూన్ 8: సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్‌మహాజన్ జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను వెల్లడిం చి, అవగాహన కల్పించారు. లోన్ యాప్, లాటరీ, పార్ట్‌టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మీ ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

సీఎంతో ముఖాముఖికి విద్యార్థిని ఎంపిక

ముస్తాబాద్, జూన్ 8: బంధనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాతూరి ప్రణవి ఇటీవల విడుదలైన పదో తరగతిలో ఫలితాల్లో 10జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా ఈ నెల 9, 10 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డితో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సదరు విద్యార్థిని ఎంపికైంది. దీంతో పాఠశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి, ప్రణవిని ప్రత్యేకంగా అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730
CHANGE OF NAME
★S. HEMALATHA W/o. Narender H.No: 10-2-47, Sainagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed as Kondi Latha W/o. Narender.
NTK-311496
పాస్ పోర్ట్ పోయినది
తేది: 01/11/2014, రోజున కరీంనగర్ మంకమ్మతోట నుండి భాగ్యనగర్‌కి మా యొక్క ఇల్లు షిఫ్టింగ్ చేస్తుండగా మార్గ మధ్యంలో నా యొక్క Passport (No: G4482160) పోయినది. దొరికిన వారు సంప్రదించండి||
కన్నోజు శ్రీనివాస్
సెల్: 9959933151
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సర్కారు బడుల్లోనే మెరుగైన విద్య

ముత్తారంలో బడిబాట ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు

సుల్తానాబాద్‌రూరల్, జూన్ 8: సర్కారు బడుల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో మెరుగైన బోధన అందిస్తామని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. మండలంలోని ఐతరాజ్‌పల్లి నిర్వహించిన బడిబాటకు శనివారం ఆమె హాజరయ్యారు. కార్యక్రమ తీరుతెన్నులను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేర్పించి ఆర్థికంగా ఇబ్బందిపడవద్దని సూచించారు.

ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా బోధన

ముత్తారం, జూన్ 6: ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన అందిస్తామని అడవిశ్రీరాంపూర్ జ డ్పీహెచ్ ఎస్, ప్రైమరీ స్కూల్ ప్రధానో పాధ్యాయులు ఇరుగాల ఓదెలు, మద్దెల సుకుమార్ అన్నారు. శనివారం ముత్తారంలో బడిబాట నిర్వహించారు. అంగన్‌వాడీటీచర్లు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బందితో కలిసి ర్యాలీ తీశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ బడుల్లోని వసతులపై తల్లిదండ్రులకు వివరించారు. ఎస్ఎంసీ చైర్మన్ చిగురు ప్రవంతి ఉన్నారు.

నంది మేడారం కోర్టుకు బెంచీల బహూకరణ

బహూకరిస్తున్న ట్రస్ట్ కోఆర్డినేటర్ సూర్యనారాయణ

ధర్మారం,జూన్8: చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జీ వివేక్ అధ్వర్యంలోని విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ధర్మారం నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు శనివారం బెంచీలను బహూకరించారు. బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు ట్రస్ట్ చైర్మన్ వివేక్ సానుకూలంగా స్పందించి 30 బెంచీలను ట్రస్ట్ నుంచి పంపించారు. వీటిని ట్రస్ట్ మండల కో ఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ, సభ్యుడు ఎండీ హఫీజ్ కలిసి కోర్టు వద్ద బార్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిదార్ల సౌకర్యం కోసం బార్ అసోసియేషన్ తరపున ట్రస్ట్ ద్వారా బెంచీలు అందజేసిన ట్రస్ట్ చైర్మన్ వివేక్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు గడ్డం లింగారెడ్డి, ఈదుల ప్రదీప్‌రెడ్డి, ఎంపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

సుల్తానాబాద్ రూరల్, జూన్ 8: తెలంగాణ శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ యేడు అందజేసే ప్రతిభా పురస్కారాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరి వాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24లో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోగా మార్కుల మెమోతో సంఘ కార్యాలయంలో దరఖాస్తులను అందించాలన్నారు. వచ్చే నెలలో జరిగే సంఘం రజతోత్సవాలను పురస్కరించుకొని పురస్కారాలను ప్రదానం చేస్తామని వెల్లడించారు. విద్యార్థులు చిరునామా, తండ్రి పేరు ఆదాయ వివరాలు, బోనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించాలని పేర్కొన్నారు. అర్జీలను నేరుగా గాని లేదా శ్రీ వైష్ణవి సేవా సంఘం అధ్యక్షుడు, శ్రీవైష్ణవ సదనం, రోడ్ నంబర్-5, చంద్రపురి కాలనీ, ఎల్బీనగర్, హైదరాబాద్, 500074 చిరునామాకు పోస్టు ద్వారా పంపించాలని సూచించారు. ఆయన వెంట గోవర్ధనగిరి, మధుసూదనాచార్యులు, కొండూరి రామాచార్యులు ఉన్నారు.

రామోజీ మృతికి కోలేటి దామోదర్ సంతాపం

గోదావరిఖని, జూన్ 8: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతిపై తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ సంతాపం తెలిపారు. రామోజీరావు రైతు కుటుంబం నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఒక మీడియా దిగ్గజంగా కిర్తీగాంచారని కొనియాడారు. ఆయన మృతి మీడియా రంగానికి తీరనిలోటని చెప్పారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- పెద్దపల్లి రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య

పెద్దపల్లి రూరల్: జేఎన్టీయూ సెంటర్‌లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, జిల్లా కో ఆర్డినేటర్

పెద్దపల్లిరూరల్, జూన్ 8: పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కో ఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనర్సయ్య తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా 6098 మంది పరీక్షలు రాయనున్నారని, పెద్దపల్లిలో -6, సుల్తానాబాద్-2, మంథనిలోని రామగిరి మండలం జేఎన్టీయూ-1,రామగుండం, గోదావరి ఖనిలలో-5 కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. టీజీపీఎస్సీ నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సెంటర్లలోకి అభ్యర్థులను అనుమతిస్తామని పేర్కొన్నారు. 10 గంటల తర్వాత ఎట్టిపరిస్థితుల్లో సెంటర్లలోకి అనుమతి ఉండదని చెప్పారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు గుర్తింపు కార్డు, అవసరం మేరకు ఒక ఫొటో తెచ్చుకోవాలని సూచించారు.

సెంటర్లను సందర్శించిన ఆదనపు కలెక్టర్

జ్యోతినగర్, జూన్ 8: రామగుండం మండలంలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా నోడల్ ఆఫీసర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సందర్శించారు. ఎన్టీపీసీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సెంటర్‌తో పాటు గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలురు, బాలికల కళాశాలతో పాటు డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలోని సెంటర్లకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఇక్కడ రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె లక్ష్మీనర్సయ్య, టీజీపీఎస్సీ అజయ్‌కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అధికారులు ఉన్నారు.

సెంటినరీకాలనీ జేఎన్టీయూలో..

రామగిరి జూన్ 8 : సెంటినరీకాలనీ జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా పరీక్షా కేంద్రాల జిల్లా నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ సందర్శించారు. ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సెంటర్లలో సకల వసతులు సమకూర్చాలని సూచించారు. కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య, టీజీపీఎస్సీ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పరీక్షకు పటిష్ట బందోబస్తు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 8: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షకు రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 14 సెంటర్లలో 6,098 మంది, మంచిర్యాల జిల్లాకు చెందిన అభ్యర్థు లు 27 సెంటర్లలో 9,384మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. సెంటర్ల 144 సెక్షన్ అమలు చేసినట్లు సీపీ తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్‌టికెట్‌తో పాటు మూడు కలర్ పాస్ ఫొటోలు, హాల్‌టికెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకోని పరీక్షకు హాజరు కావాలని సీపీ కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

రామగిరి, జూన్ 8: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మంథని సీఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సెంటినరీకాలనీ రాణీ రుద్రమదేవి స్టేడియంలో శనివారం ఉదయం స్థానిక అండర్-14 చిన్నారుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడలతో మానసికోల్లాసం, శారీరక శ్రమ లభిస్తుందని, ఏలాంటి రోగాలు దరి చేరవన్నారు. ప్రతి ఒక్కరూ ఆటల్లో పాలు పంచుకోవాలన్నారు. అండర్-14 ఏ జట్టు, 16 ఓవర్లలో 186/3 పరుగులు చేయగా, బీ జట్టు 182/7 పరుగులు చేసి అపజయంపాలైంది. ఈ కార్యక్రమంలో రామగిరి ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు డా.బొడ్డుల జగన్, సూదుల లైలయ్య, సంగెం రాజేందర్, పార్థ, పీవీ రావు, తిరుపతి రెడ్డి, బొడిగే శ్రీధర్, తన్నీరు ప్రదీప్, సాక్షిత్ రావు, సంప్రీత్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మృగశిర సంబురం..చేపల కోసం ఎగబడ్డ జనం

చేపలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

కోల్‌సిటీ, జూన్ 8: మృగశిర కార్తె ప్రారంభమైన శనివారం ఉదయం నుంచే చేపల కొనుగోళ్ల కోసం జనం ఎగబడ్డారు. స్థానిక ఫిష్ మార్కెట్‌తోపాటు నగరంలోని ప్రధాన రోడ్లకు ప్రక్కన చుట్టు పక్కల గ్రామాల చెరువులు, గోదావరి, ఎన్టీపీసీ డ్యామ్ నుంచి పట్టిన చేపలను తీసుకవచ్చ